


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 8 నవంబర్ 2024    4 పేజీలు




# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఎ. శరత్**

- కొనుగోలు కేంద్రాల పరిశీలన
- నిర్ణీత గడువులోపు ఇంటింటి సర్వే



**సూర్య, నిజామాబాద్ :**

ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ.శరత్ తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి గురువారం ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శరత్ తనిఖీ చేశారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు రోజుల తరబడి వేచిచూడాల్సి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ధాన్యం తూకం జరిపించాలని



సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించాలని, రవాణపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యానికి సంబంధించి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు రకం, సన్నరకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్ లో నమోదు (మిగతా 2లో)




# కొండకేగిన.. లక్ష్మీనరసింహుడు

**సూర్య, భీమ్‌గల్**

ఉత్తర తెలంగాణలోని ప్రముఖ క్షేత్రంలో ఒకటైన నింబాద్రినృసింహస్వామి (లింబాద్రి గుట్ట) బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి.ప్రతి ఏటా కార్తీక మాసంలో 11 రోజుల పాటు జరిగే స్వామి వారి వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుండి కాకుండా కర్ణాటక, మహా రాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రల నుండి భక్తులు వస్తారు.స్వామీ వారి రథోత్సవం రోజున వేలాది భక్తజనం తో లింబాచల క్షేత్రం కిటకిటలాడనుంది. మంగళవారం భీమ్‌గల్ పట్టణంలో పాత అంగడిబజార్ లో గల గ్రామలయంలోని నుంచి ఉత్సవస్వామీ వారు ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో మంగళ వాయిద్యాలతో, భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఊరేగింపుతో లింబచల క్షేత్రం కి బయలుదేరారు. ఆలయ ధర్మకర్త నంబి లింబాద్రి,కుటుంబనికులు బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. లింబాద్రి గుట్ట పైకి బయలుదేరిన ఉత్సవ విగ్రహాలకు దారికి ఇరువైపులా మహిళలు నెత్తిన బోనాలు ధరించి మంగళహారతులతో నడిచారు.పట్టణ గ్రామలయం నుండి ప్రారంభం అయిన ఉత్సవ స్వామివారి యాత్ర కు దారి పొడువునా భక్తులు నీరాజనం పలికారు.



# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**సూర్య కామారెడ్డి**

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని సచివాలయంలో ఖమ్మం జిల్లా వైరా, మధిర నియోజకవర్గాల నుండి మహాత్మా జ్యోతిభా పూలే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇటీవల ప్రభుత్వం డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు పెంచడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ,ఎంపీలు బలరాం నాయక్, రఘురామ్ రెడ్డి, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ,ఎమ్మెల్యే కాలే యాదయ్యతో పాటు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలికే వెంకటేశ్వరుడు

- రేపే తిరు నక్షత్రం - 108 ప్రదక్షిణలకు భక్తులు సిద్ధం





**సూర్య మోర్తాడ్**

(వివరాలు లోపలి పేజిల్లో)

# కుల సర్వే పూర్తి సమాచారంతో సేకరించాలి

- ఉమ్మడి జిల్లా అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్

**రైతులు పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి**

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**సూర్య, కామారెడ్డి బ్యూరో**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఇంటింటి సమగ్ర సర్వేను వేగంగా పూర్తి సమాచారం సేకరించాలని, సర్వే లో ఆయా కుటుంబాలు అందించే వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సమాచారం ఉంటేనే అభివృద్ధి ప్రణాళికలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతీ టీమ్ రోజుకు కనీసం 15 గృహాలను సర్వే చేయాలని సూచించారు. జిల్లాలో సర్వే కోసం ఏర్పాటుచేసిన ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్ ల వివరాలను అంతకుముందు కలెక్టర్ (మిగతా 2లో)

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

చేయాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే, రైతులకు సకాలంలో చెల్లింపులు జరుగుతాయన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాలలో గోడౌన్లను గుర్తించాలని అన్నారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 4,33,772 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయగా అందులో అత్యధికంగా 3.71 లక్షల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని వివరించారు. 1 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని, ఇందులో 80శాతానికి పైగా సన్న ధాన్యం ఉందని తెలిపారు. రైతుల నుండి సుమారు 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 673 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. సన్న ధాన్యం సేకరణ కోసం 439 కేంద్రాలు, దొడ్డురకం ధాన్యం కొనుగోళ్ల కోసం 234 కేంద్రాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రస్తుతం 370 కేంద్రాలలో రైతుల నుండి ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. బోధన్, బాన్సువాడ ఏరియాలలో మరో మూడు వారాల వరకు ధాన్యం కొనుగోళ్లు కొనసాగనుండగా బాల్కొండ తదితర ప్రాంతాలలో పంట దిగుబడులు కొంత ఆలస్యంగా వచ్చినందున డిసెంబర్ 15వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాల్సి వస్తుందని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.

## నిర్ణీత గడువులోపు ఇంటింటి సర్వే: ప్రత్యేక అధికారి శరత్

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. స్థానిక రోడ్లు-భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వే ప్రగతిని సమీక్షించారు. ప్రతి నివాస గృహాన్ని ఎన్యూమరేటర్లు సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో కుటుంబ వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సర్వే ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, నిర్ణీత కాల వ్యవధిలోపే సర్వే పూర్తయ్యేలా సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతిరోజూ సగటున 15ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలను సేకరించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 9నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను అన్నివిధాలుగా సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా 3,247 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి, అంతే సంఖ్యలో ఎన్యూమరేటర్లను నియమించామని, పర్యవేక్షణ కోసం 356 మంది సూపర్వైజర్లను నియమించామని వివరించారు. ప్రత్యేక అధికారి వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయా గౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు తదితరులు ఉన్నారు.

# కుల సర్వే పూర్తి సమాచారంతో సేకరించాలి


**(మొదటి పేజి తరువాయి)**

వివరించారు. క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పనిచేయడం ద్వారా పనులు వేగంగా పూర్తవుతాయని అన్నారు. సర్వేతో పాటు ఆన్లైన్ ఎంట్రీలు కూడా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ప్రతీ చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రైతుల సంక్షేమం దృష్ట్యా కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతే కాకుండా సన్న వడ్లు కొనుగోలుకు ప్రత్యేక సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడంతో పాటు ట్యాబ్ ఎంట్రీలు చేయడం ద్వారా ప్రగతి కనబడుతుందని అన్నారు. సెంటర్ లో కొనుగోళ్లు చేసిన ధాన్యం ను వెంట వెంటనే మిల్లులకు రవాణా చేసేందుకు లారీ ట్రాన్స్ పోర్టర్ల యజమానులతో సమావేశం నిర్వహించి తెలియజేయాలని సూచించారు. ధాన్యం నిల్వ చేసేందుకు రైస్ మిల్లర్లకు సహకరించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోళ్లు చేపడుతున్నదని తెలిపారు. మండల స్థాయిల్లో తహసీల్దార్లు సెంటర్లను సందర్శించాలని సూచించారు. తొలుత జిల్లాలో కొనుగోలు చేస్తున్న ధాన్యం పంట వివరాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివరిస్తూ, జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇందులో సన్న రకం వడ్లు కొనుగోలుకు 67 సెంటర్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 4466 మంది రైతుల నుండి 30629 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, లారీల్లో ఆయా రైస్ మిల్లులకు తరలించి, ట్యాబ్ ఎంట్రీ జరుగుతున్నదని తెలిపారు. గోనె సంచులు, ట్రాన్స్పోర్టేషన్, మిల్లర్ల బ్యాంక్ గ్యారంటీ, రైతులకు చెల్లింపులు, తదితర అంశాలపై వివరించారు. అంతకుముందు కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి సందర్శించారు. రైతులతో ఆయన మాట్లాడుతూ., రైతులు పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ తీరును ప్రత్యేక అధికారి, కలెక్టర్ లు సందర్శించి, స్టిక్కర్ పై నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని రజిత, స్థానిక తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఇతర అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎంపీడీవోగా పదోన్నతి పొందిన అతినారపు ప్రకాష్ కు సన్మానించిన బారాస నాయకులు

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి కేంద్రంలో ఎంపీఓగా విధులు నిర్వహించిన అత్తినారపు ప్రకాష్ కు ఎంపీడీవో గా పదోన్నతి లభించింది. ఎల్లారెడ్డి ఎంపీడీవో గా గురువారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాజీ సర్పంచ్ బట్టి కాడి రవీందర్ గౌడ్ బారాస యువజన నాయకుడు హట్కరి బబ్లు శాలువాతో సన్మానించి పూల బోకెను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ., ఎల్లారెడ్డిలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందిన అతినారపు ప్రకాష్ పదోన్నతి పై ఎల్లారెడ్డి లోనే ఎంపీడీవో గా విధుల్లో హాజరు కావడం చాలా సంతోషకరం అని వారన్నారు ఈ కార్యక్రమంలో అట్కారి బబ్లు, పడమటి దయాకర్, లక్ష్మపూర్ తాజా మాజి సర్పంచ్ బట్టి కాడి రవీందర్ గౌడ్, ఎడ్ల రవి, నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు నల్గురు విద్యార్థుల ఎంపిక

**- గోపాల్ పేట్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు**

**- బొల్లారం హైస్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు**

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని గోపాల్ పేట్ ,బోల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు చెందిన నల్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్టు ఆయా పాఠశాలల పీడీ సబాత్ కృష్ణ, పీఈటీ సుకు మార్ గౌడ్‌లు గురువారం తెలిపారు. గోపాల్ పెట్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు అర్చన,మల్దీప్ సింగ్‌లు రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. ఈనెల 9న నిర్మల్ లో జరగబోయే రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలలో ఈ విద్యార్థులు పాల్గొననున్నట్టు తెలిపారు. అలా గే బొల్లారం హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. అండర్14 ఖోఖో పోటీలకు విద్యార్థి కిషన్, అండర్ 17 ఖో ఖో పోటీలకు విద్యార్థి నవీన్‌లు ఎంపికైనట్లు పీఈటీ సుకుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు మండల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, గోపాల్ పేట్ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు వెంకట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు రాము,కవిత, తదితరులు విద్యార్థులను అభినందించారు .



## సర్వే స్టిక్కర్లను ఇంటింటికి అంటించాలి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోతాయి పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను గురువారం ఎంపీడీవో నరేష్ సందర్శించి పరిశీలించారు. సర్వే స్టిక్కర్లను ఇంటింటికి పక్కాగా అంటించి వివరాలను సేకరించాలని ఎన్యుమరేటర్స్ కు తెలిపారు. వీరితోపాటు ఎంపీఓ మలహరి ఎల్లమ్మ తండాలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.

## బిజెపి రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్న కాటిపల్లి

**సూర్య కామారెడ్డి**



రాష్ట్ర నాయకత్వం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారతీయ రాష్ట్ర స్థాయి సంస్థ గత జనతా పార్టీ తెలంగాణ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాజరాజేశ్వరి గార్డెన్స్ లో నిర్వహించిన బిబీజేపీ రాష్ట్ర స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి మరియు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణా తార , జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువులో చేప పిల్లల విడుదల

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు లో జిల్లా మత్స్య శాఖ సహాయ అధికారి శ్రీపతి, ఆర్డీవో మన్నె ప్రభాకర్, మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాం త్ తో కలిసి చేప పిల్లలను గురువారం విడుదల చేశారు. మత్స్యకారులకు రాహు ,మెరుగు, కట్ల రకాల చేప పిల్లలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముని సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, ఎంపీడీవో ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమసాయిబాబా, కౌన్సిలర్ నీలకంఠం, మత్స్య శాఖ అధి కారులు ఎఫ్ఏలు శ్వేత, సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, మంచిర్యాల విద్యాసాగర్, సంఘాని పోచయ్య, గాదె తిరుపతి, ఆశ మోళ్ల సాయిబాబా పాల్గొన్నారు.

## ధూమపాన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి

**సూర్య- బిక్కనూర్**



ధూమపాన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండల వైద్యులు సూచించారు. గురువారం జాతీయ పొగాకు నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులకు వల్ల కలిగే నష్టాలను వారికి వివరించి అవగాహన కల్పించారు.ప్రస్తుత కాలంలో యువత ధూమపానానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ తమ ఆరోగ్యాలను వారే నాశనం చేసుకుంటున్నారని, ఇప్పటికైనా ధూమపానం వల్ల కలిగే నష్టాలను గుర్తించి ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి దివ్య, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఏఎన్ఎంలు హేమలత, శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో వృద్దురాలి ఆత్మహత్య

**సూర్య గాంధారి**



అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా కుంగిపోయిన ఒక వృద్దురాలు ఆత్మహత్య చేసుకున్న ఘటన గాంధారి మండలం గండివేట్ గ్రామంలో చోటుచేసుకుంది. గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గండివేట్ గ్రామానికి చెందిన ధ్యానబోయిన నాగవ్వ (71) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఈ విషయమై బుధవారం మధ్యాహ్నం డాక్టర్ దగ్గర చూయించుకుంటాను అని ఇంట్లో చెప్పి సితాయిపల్లి గ్రామానికి వెళ్ళింది. తిరిగి ఎంతకు ఇంటికి రాకపోవడంతో కొడుకు భాస్కర్, కుటుంబ సభ్యులు వెతకారు. సితాయిపల్లి వైపు వెళ్లగా అక్కడ పీర్ల బావి వద్ద నాగవ్వ కు చెందిన బ్యాగ్, చెప్పులు కనపడగా పోలీసులకు సమాచారం అందించారు. గురువారం ఉదయం ఫైర్ సిబ్బంది సహాయంతో బావిలో వెతకగా నాగవ్వ మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలి కొడుకు భాస్కర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# పిలిస్తే పలికే వెంకటేశ్వరుడు....

## - రేపే తిరు నక్షత్రం - 108 ప్రదక్షిణలకు భక్తులు సిద్ధం

**సూర్య మోర్తాడ్**



పిలిస్తే పలికే కోనేటి రాయుడు మోర్తాడ్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరుడు. శతాబ్దాల చరిత గల మోర్తాడ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం జరిగే స్వామి వారి తిరు నక్షత్ర వేడుకలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యంత పురాతన మహిమాన్వితమైన ఆలయం కావడంతో భక్తుల కొంగు బంగారమై పూజలు అందుకుంటుంది. దాదాపు ఆరు శతాబ్దాల చరిత్ర గల మోర్తాడ్ ఆలయం గురించి గౌడ సంఘం వారు ప్రచురించిన మోర్తాడ్ చరిత్రలో స్పష్టంగా పేర్కోన్నారు. ఆ రోజుల్లో తిరుమల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని కాంక్షించి అక్కడికి వెళ్ళలేని పరిస్థితుల్లో ఓ వృద్ధ మునీశ్వరుడు తపమాచరించాడు. తడపాకల గోదావరి తీరంలో తపస్సు చేశాడు. ఆ సమయంలో వృద్ధునికి స్వప్నంలో సాక్షాత్కారించిన తిరుమల శ్రీనివాసుడు తను సర్ప రూపంలో వెళుతున్నానని చెప్పి ఎక్కడైతే అంతర్ధానమవుతానో అక్కడ ఆలయాన్ని నిర్మించి పూజలు చేయాలని కొరాడు. ఆ మరునాడే గోదావరి నుండి ప్రారంభమైన సర్పం ప్రస్థుతం మోర్తాడ్లో ఆలయం ఉన్న ప్రాంతంలోనే అదృశ్యమయిందని, స్వామి ఆదేశం మేరకే ప్రస్థుత ఆలయాన్ని అక్కడ నిర్మించారని పుస్తకంలో పేర్కోన్నారు. అనాటి నుండి నేటి వరకు విశేష పూజలు అందుకుంటున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరుడు భక్తుల కొంగు బంగారమై విరజల్లుతున్నాడు. ప్రతి పాల్గుణ మాసంలో నవర్ణిక బ్రహ్మోత్సవాలతో పాటు దసర నవరాత్రి) ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఆలయంలోని పద్మావతి శ్రీనివాసుల మూరవిరాట్టులు ఎప్పుడు చిరునవ్వు చిందిస్తూ తమను దర్శించుకున్నా భక్తులకు అభయం కల్పిస్తూ ఉంటారు. ఆలయ ప్రధాన మండపంలోని అల్లు ఒండ అంటే భక్తుల కొర్కెలు తీర్చే కల్పతరువు. అల్లు బండ ముందు కూర్చుని మధ్యలో రూపాయి నాణాన్ని పెట్టి బండ చుట్టు ఉన్న గీత పైన రెండు చేతుల పెద్దన వేళ్ళు పెడతారు. భక్తుని ప్రమేయం లేకుండానే బండ పై పెట్టిన వెళ్ళు కదిలి బండ చుట్టు తిరుగుతాయని అలా జరిగితే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అతి పూరాతన ఆలయం కావడంతో కొర్కెలు తీరిన భక్తులు కానుకల రూపేనా మొక్కులు చెల్లించుకుంటారు. ఇందులో భాగంగానే స్వామివారి బ్రహ్మోత్సవాలకు గాను భక్తులు అన్ని రకాల వాహనాలను అందజేశారు. ఇదిలా ఉండగా ఆలయం మతసామరాస్యానికి ప్రతికగా నిలుస్తుంది. ఆలయం ముందు భాగంలో సింహాద్వారం నిర్మాణానికి గాను గల్ఫ్ దేశంలో ఉంటున్న భక్తులు కొందరు నిధులను సమకూర్చారు. ఇందులో గ్రామానికి చెందిన మైనారిటి యువకులు ఉండటంతో వారి పేర్లు కుడ శిలాఫలకంపై ఏర్పాడు చేయడంతో మతసామరస్యం వెళ్ళివిరుస్తోంది.

### రేపే తిరు నక్షత్ర వేడుకలు

స్వామి వారి తిరు నక్షత్రం శ్రావణ నక్షత్రం కావడంతో ఆ రోజున స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ రోజు ఆలయంచుట్టు 108 ప్రదీక్షిణలు చేస్తే కోరిన కొరికలన్ని నెరవేరుతాయని భక్తుల పగాడ నమ్మకం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమం కొనసాగుతు వస్తోంది. ఈ సారి ప్రత్యేకంగా శనివారం రోజున శ్రావణ నక్షత్రం రావడంతో రెట్టింపు సంఖ్యలో భక్తులు వస్తారని భావించిన గ్రామ కమిటి సభ్యులు అందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు వేకువ జామునే ఆలయంలోని పద్మాపతి శ్రీనివాసుల మూలవిరాట్ లను వేదోక్తంగా పంచామృత అభిషేకాన్ని నిర్వహిస్తారు. అంతేగాకుండా విశేష అలంకారం తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. వేకువ జాముననే భక్తులు ఆలయానికి చేరుకొంటారు. స్వామిని దర్శించుకొని ఆలయం చుట్టు 108 ప్రదక్షిణలు చేస్తారు. మద్యాహ్నం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతునే ఉంటుంది.

### బక్తుల కొంగు బంగారమే

మోర్తాడ్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగుబంగారం అని ఆలయ అనువంశీక ప్రదాన అర్చకులు దప్పూరి ప్రవీణ్ చార్యులు తెలిపారు. తమ వంశం వారే అనాదిగా స్వామివారికి విశేష అర్చన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రదక్షిణలు చేసి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కొరారు.



## తలమడ పాఠశాలకు గ్రీన్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ క్రీడా సామాగ్రి సాయం


**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ ఉన్నత పాఠశాలకు గ్రీన్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారి తరపున 30 వేల రూపాయల విలువైన క్రీడా సామాగ్రి అందించడం జరిగింది. ఈ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్యార్థుల కోసం క్రీడా సామాగ్రి, పండగల సందర్భాల్లో బహుమతులు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి విశేషంగా సహకరిస్తోంది. ఈ సందర్భంగా సంస్థ AGMలు . ఏసుబాబు. భాషా గ కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దొమ్మటి బిక్షపతికి క్రీడా సామాగ్రిని అందజేశారు.తలమడ ఉన్నత పాఠశాలకు గ్రీన్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతిసంవత్సరం క్రీడా సామాగ్రిని అందించడం ద్వారా విద్యార్థులకు శారీరక అభివృద్ధికి, క్రీడా ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి సహాయం చేస్తోంది. క్రీడా సామాగ్రి అందించడం ద్వారా పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, షటిల్ వంటి ఆటలను ప్రోత్సహించడం, మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఈ సంస్థ ఎంతో సహకారం అందించింది.

## నేడు పోల్కపేట్ కు మాధవనంద స్వామి రాక

**సూర్య, లింగంపేట్**



నేడు పోల్కంపేట్ గ్రామానికి మాధవానంద స్వామి వస్తున్నట్లు పోల్కంపేట్ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.పోల్కంపేట్ గ్రామంలో హనుమాన్ మందిరంను నూతనంగా నిర్మాణం చేయడం కోసం ప్రస్తుతం ఉన్న హనుమాన్ టెంపుల్ ను ఆయన దర్శించి పరిశీలిస్తారని వారు తెలిపారు.గ్రామస్తులందరు ఉదయం ఏడు గంటల వరకు హనుమన్ మందిరం వద్దకు రావాలని వారు పేర్కొన్నారు.

## ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గార్వీ పండుగ

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం గ్యార్వీ పండుగను ఘనంగా నిర్వహించారు. గోపాల్ పేట్ - ఎల్లారెడ్డి రూట్ లో ఆటోలు నడిపే డ్రైవర్లు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గ్యార్వీ పడుగను భక్తీ శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గ్యార్వీ పండుగను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు ముహ్మద్ యూనుస్, ఉపాధ్యక్షుడు సాబేర్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

**సూర్య రెంజల్**



జిల్లా అందత్వ నివారణ సొసైటీ ఆర్బిఎస్కె సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత ,ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. రెంజల్ మండలంలోని దూపల్లి లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందించడం జరిగినదని కంటి వైద్య సహాయకులు లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలో 8 పాఠశాలలో పరీక్షలు జరిపి, 40 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించడం జరిగిందని, వారికి కంటి అద్దాలు పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్కె వైద్యాధికారి విజయ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు వెంకటలక్ష్మి ,ఆరోగ్య విస్తీర్ణ అధికారులు శ్రావణ్ కుమార్, రవీందర్, పిఆర్టియు మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ఆరోగ్య కార్యకర్తలు రామకృష్ణ, చిన్నయ్య పాల్గొన్నారు

## రెండో రోజు కొనసాగిన స్టిక్కర్ల అతికించే కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ , కుల సర్వేలో భాగంగా రెండో రోజు గురువారం ఇంటింటికి స్టిక్కర్ల అంటివేత కార్యక్రమం కొనసాగింది. మండలంలోని స్టిక్కర్ ల అంటివేత కార్యక్రమాన్ని సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటిలోగా 100% స్టిక్కర్ల అంటివేత కార్యక్రమం పూర్తవుతుందని, శనివారం నుండి ఇంటింటి సర్వే కొనసాగు తుందని అధికారులు తెలిపారు. కాగా సర్వే ప్రక్రియను ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి లు పరిశీలించారు

## గ్రంథాలయాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలుస్తాం

**సూర్య బిక్కనూర్**



గ్రంథాలయాల అభివృద్ధి కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్రంలోని గ్రంథాలయాల సంస్థల చైర్మన్లు కలిసి సమస్యలను వివరిస్తామని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. గురువారం రాష్ట్రంలోని పలువురు జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్లు హైదరాబాదులోని సెంట్రల్ లైబ్రరీని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల గ్రంథాలయాల సంస్థ చైర్మన్లు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన నూతన విద్యుత్ అధికారి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మంచిర్యాల జిల్లా నుండి కామారెడ్డి జిల్లా అధికారిగా బదిలీపై నూతనంగా విచ్చేసిన ఎలక్ట్రిసిటీ ఎస్.ఈ,ఎన్. శ్రావణ్ కుమార్ కామారెడ్డిలో పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఎస్. ఈ.ని సన్మానించి, స్వాగతం పలికారు. సమావేశంలో కామారెడ్డి జిల్లా రిటైర్డ్ ఎలక్ట్రి సిటీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు ఎం రాజన్న, జిల్లా కార్యదర్శి సాయ గౌడ్, జేఏసీ చైర్మన్ బ్రహ్మం, డివిజన్ అధ్యక్షులు రఘు కుమార్, లక్ష్మణ రావు, ప్రతినిధులు చంద్రకాంత్, రహీం, కిషన్ తదితరులు హాజరైనారు. గతంలో ఎస్ ఈ గా పనిచేసిన రమేష్ కరీంనగర్ జిల్లా ఎస్ఈగా బదిలీ అయ్యారు.

## ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు

**సూర్య రెంజల్**



మండలంలోని వీరన్న గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణ పనులను డిఫైఈఈ రాజయ్య పరిశీలించారు. గురువారం పాఠశాల జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేస్తూ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రవారీ గోడకు నిధులను మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం లేకుండా పనులను చేపట్టాలన్నారు. ఆయన వెంట మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా సివి రామన్ జయంతి

**సూర్య, ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సివి రామన్ జయంతి సందర్భంగా విద్యార్థులకు రంగోలి, సంగీతం,క్విజ్ పోటీలను రెంజల్ కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంగీతం, రంగోలి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సాయిలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర శివ మందిర అభివృద్ధి కమిటీ 8 వ తేదీన ప్రమాణ స్వీకారోత్సవం

**సూర్య, బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ హరికాంత్ చారి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాలయం అభివృద్ధి కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, కావున పుర ప్రముఖులు అధికారులు, అనధికారులు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు కమల భూమేష్, సింగం లక్ష్మణ్, సూరలింగం, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన అనుసూజ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, నిజామాబాద్**

నిజామాబాద్ నగరంలో డ్వాక్రా మహిళా సంఘం మహిళలను మోసం చేసిన గాజులపేట్ ప్రాంతానికి చెందిన బొప్పిడి అనసూజరెడ్డి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విన్నవించారు. గురువారం జిల్లా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం వినతిపత్రం అందజేశారు. సిపిఎం మహిళా సంఘానికి చెందిన నాయకురాలిగా చలామణి అవుతూ 16డ్వాక్రా గ్రూపులను 200 మంది డ్వాక్రా మహిళలను మోసం చేసిన ఘటనపై విచారణ చేపట్టాలని నవయుగబాట సమైక్య ఆధ్వర్యంలో మెప్మా పీడీ రాజేందర్‌కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు లక్ష్మి, సవిత, అధ్యక్షురాలు అంతని



విజయ మాట్లాడుతూ అమాయకులైన మహిళల పై బ్యాంకులో లోను తీసుకొని సగం డబ్బు వాళ్లకు ఇచ్చి సంఘం డబ్బు తన వద్ద పెట్టుకుందని అన్నారు. తిరిగి మొత్తం డబ్బులు వడ్డీతో చెల్లించాలని డిమాండ్ చేశారు. అనసూయ రెడ్డి అనేక మందిని మోసం చేస్తుందని, 16స్వయం సహాయక సంఘాలను మేప్మా కు సంబంధం లేకుండా 10సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. విషయం తెలిసినప్పటికీ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించారని, ఎదిరించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తానని బెదిరింపులకు గురిచేస్తుందని అన్నారు. తమ డబ్బుతో ఆమె వడ్డీ వ్యాపారాలను కొనసాగిస్తుందని, లైసెన్సు లేకుండా చిట్టీలు నిర్వహిస్తూ చక్రవడ్డీలను వసూలు చేస్తున్నదని ఆరోపించారు. మహిళలకు చెల్లించాల్సిన పొదుపు డబ్బులను కూడా తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వలేదన్నారు. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ చేపట్టి డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న బొప్పిడి అనసూజారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రమాబాయి, సవిత, 50 మంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పరిశీలించిన డిప్యూటీ ఈఈ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండాలో గురువారం డబుల్ బెడ్ రూమ్ లలో పైప్ లైన్ లను పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరి పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ లో మౌలిక వసతులు, పైప్ లైన్లు సక్రమంగా లేకపోవడంతో వాటిని మరమ్మతులు చేయడం కోసం పరిశీలించారు. వీరి వెంట లింగంపేట్ ఎంపీడీవో నరేష్, ఎంపిఓ మలహరి, పంచాయతీ కార్యదర్శి తాండవాసులు ఉన్నారు.

## సౌభాగ్య సారె సమర్పణ

**సూర్య, భీమ్‌గల్ :**



భీమ్‌గల్ మండలం లింబాద్రి క్షేత్రం పై ఉత్సవాల ప్రారంభంలో భాగంగా గురు వారం పెదంగంటి ఎల్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. శ్రీ వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా మొట్ట మొదటిగా క్షేత్ర పురాణంలో శ్రీ స్వామి ఆదేశానుసారం సారె సమర్పణ గావిస్తారు. భీమ్‌గల్ గ్రామ దేవత అయిన శ్రీ పెదంగంటి ఎల్లమ్మ తల్లికి శ్రీవారి ఆలయం తరపున సౌభాగ్య సారెను సమర్పణ గావించారు. అంతకు ముందు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో సారె ను నెత్తిన ధరించి ఊరేగింపు గా పెదంగంటి ఆలయం వరకు వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో బడా భీమ్‌గల్ తాజా, మాజీ సర్పంచ్ ఎర్రోళ్ల సంజీవ్, కొట్టల అశోక్, అరుణ్ పాల్గొన్నారు

## చేపల పెంపకంపై విద్యార్థులకు అవగాహన

**సూర్య, భీమ్‌గల్**



ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఫిషరీస్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓజేటి లో భాగంగా అధ్యాపకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపల పెంపకం పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి పర్యవేక్షణ లో పట్టణ కేంద్రంలోని రాగుల కుంటలోని నీటి నాణ్యత, నీటిలో పెరిగే విష జంతువులు, ప్లవకాలు వాటి వల్ల కలిగే లాభాలను మరియు నష్టాలను గూర్చి క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా వివరించడం జరిగింది. నీటి యొక్క లవణీయత, భౌతిక , రసాయన లక్షణాలను గూర్చి అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిషరిష్ విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని అమ్రద్ గ్రామంలో పశువులకు గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారులు కిరణ్ దేశ్పండే, ఉమామసహేర్ తెలిపారు. సుమారు 339 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వినిత, కల్యాణి, పాషా, గంగాధర్, పుష్ప, మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు మాలోత్ మోహన్, భానోత్ సూర్య ప్రకాష్ తెలిపారు. అనంతరం బాలల హక్కుల పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి త్రీవ గాయాలు

**సూర్య, ఎడపల్లి**

ఎడపల్లి మండల కేంద్రంలో టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాదారుడికి మహారాష్ట్ర ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లికొండ సాయిలు (42) పెట్రోల్ పోయించుకోవడానికి టీవీఎస్ ఎక్సెల్ తీసుకొని ఎడపల్లి శివారు ప్రాంతంలో గల గురుకుల పాఠశాల సమీపంలో బోధన్, నిజమాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకుని, తిరిగి వెళ్లే క్రమంలో వెనక నుండి మహారాష్ట్ర కు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో కిందపడి తలకు తీవ్ర గాయమై రక్తం కావడంతో స్థానికులు గమనించి హుటాహుటిన నిజమాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారని క్షతగాత్రుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## సామాజిక ఆర్థిక సర్వే - రెండో రోజు కొనసాగింపు

**సూర్య రాజంపేట**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రాజకీయ, సామాజిక, ఆర్థిక, కుల సర్వే రెండవ రోజు కూడా రాజంపేట మండలంలోని గ్రామాలలో జోరుగా కొనసాగుతుంది. సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి ప్రత్యేకంగా స్టిక్కర్లు అంటిస్తూ ప్రజల నుండి సమాచారం సేకరించడం జరుగుతుంది. సర్వేకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను పదిమంది సూపర్వైజర్లు నిర్వహిస్తున్నారు. వారు సర్వే సిబ్బందిని అన్ని విధాలుగా మార్గదర్శనం చేస్తున్నారు. ఇప్పటి వరకు 50% స్టిక్కర్లు అంటించే ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన భాగాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశం. ఎంపిఓ రఘురాం ఏఎస్ఓ ప్రకాష్ రాజంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**సూర్య మాక్లూర్**



మండలంలోని కల్లెడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అండర్ 14 విద్యార్థులు సంతోష్, అభినయ్, మిన్ను, వర్షిణి శుక్రవారం నుంచి సిద్దిపేట్‌లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నాగరాజ్, పిడి సురేందర్ తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రసాద్, లింగయ్య, సునీల్ రావు, పవన్, అరుణోదయ, సునీత, సురేఖ, రామ శర్మ, సాగర్, నాగభూషణం, శ్రీవేణి పాల్గొన్నారు.

## బీడీ కార్మికులు భారీ ర్యాలీ..కార్మికుల ఐక్యతపై పిలుపు..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బీడీ కార్మికులకు 4,016 రూపాయల జీవన భృతి అందించాలని డిమాండ్ చేస్తూ బీడీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ అనంతరం తహసీ ల్దార్ కార్యాలయం వద్ద ముట్టడికి చేరుకుని, తమ డిమాండ్లను వినిపిం చారు. తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యస్. సిద్దిరాములు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

**- కార్మికుల హక్కులపై పోరాటం**

కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, గత పదిహేను రోజులుగా కామారెడ్డి నియోజకవర్గంలోని వేలాదిమంది బీడీ కార్మికులు తమకు అన్యాయమవుతోందని, ప్రభుత్వాలు జీవనభృతి పథకాన్ని షరతుల ముసుగులో అడ్డుకుంటున్నాయని ఆందోళన చెందుతున్నారు. జీవనభృతి అందించాలని పోరాడుతున్న ఈ కార్మికులకు కామారెడ్డి ఎమ్మెల్యే ఎందుకు స్పందించటం లేదని సిద్దిరాములు ప్రశ్నించారు. వచ్చే రోజుల్లో మరింత బలంగా, ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరముందని సిద్దిరాములు పేర్కొన్నారు. 4,016 రూపాయల జీవనభృతిని షరతుల్లేకుండా అందించే వరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు..

## గోర్ బోలి భాషను గుర్తింపు కోసం పోరాటం

### - లంబాడ హక్కుల పోరాట సమితి

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తండా గ్రామ మాజీ సర్పంచ్ లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేలో బంజారా సమాజం తమ మాతృభాషగా గోర్ బోలీని నమోదు చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. సర్వే ఫారంలో పదవ ప్రశ్నగా ఉన్న మాతృభాష స్థానంలో బంజారా సమాజానికి చెందిన ప్రతివారు "తెలుగు" అని కాకుండా "గోర్ బోలి"ని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా గోర్ బోలీ మాట్లాడే వారి సంఖ్యను గుర్తించడానికి ఇది ఎంతో కీలకం అవుతుందని తెలిపారు.

**గోర్ బోలి భాషను ఎనిమిదవ షెడ్యూల్లో చేర్పించే లక్ష్యం..**

తెలంగాణ ప్రభుత్వం నుంచి గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చించేందుకు తీర్మానం పంపించే ప్రక్రియను ప్రారంభించడం ఎంతో సులువుగా ఉంటుంది. దీనివల్ల బంజారాలకు విద్య, ఉద్యోగాలలో అవకాశం పెరిగే అవకాశం ఉందని వినోద్ కుమార్ చెప్పారు.

**భిన్న రాష్ట్రాలలో బంజారాలకు వేర్వేరు పేర్లు..**

విభిన్న రాష్ట్రాల్లో బంజారాలకు వేర్వేరు పేర్లు ఉన్నప్పటికీ వారి మాతృభాష, సాంప్రదాయాలు ఒకే విధంగా ఉంటాయి. తెలంగాణలో వీరిని "లంబాడీలు" అని పిలుస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో "సుగాలి", కర్ణాటక, మహారాష్ట్రలో "బంజారా" అని పిలుస్తారు.

## లొద్ది రామన్న ఆలయ దారికి క్లియరెన్స్

**సూర్య, భీమ్‌గల్**



మండలంలోని పిప్రి గ్రామ శివారులో ఉన్న లొద్ది రామన్న ఆలయానికి వెళ్లే దారికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నుండి ఉన్న అడ్డంకులు తొలిగాయి. భీంగల్ మండలం రహత్ నగర్ గ్రామానికి చెందిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌నుండి క్లియరెన్స్ ఇప్పించారు. ప్రతియేటా శ్రీరామ నవమి సందర్భంగా ఈ ఆలయం లో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. పౌర్ణమి రోజున ఆలయం లో హెూమం, అన్నదానం నిర్వహిస్తారు. శ్రీ సీతా రాములను దర్శంచుకునేందుకు ఆలయానికి భక్తులు వస్తారు. ఆలయానికి వెళ్లేందుకు గాను అటవి మార్గం నుండి దారి తీయాల్సి ఉంటుంది. నిధులు మంజూరైనా నిర్మాణం కొరకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతి లేక పోవడం తో రొడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ఈ విషయం పిప్రి గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ద్రుష్టి కి తెచ్చారు. వెంటనే స్పందించిన పీసీసీ అధ్యక్షులు రొడ్డు నిర్మాణం కొరకు ఉన్న అడ్డంకులను జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి క్లియరెన్స్ ఇప్పించారు. రొడ్డు నిర్మాణం కొరకు ఉన్న అడ్డంకులు తొలగించేందుకు సహకరించిన పీసీసీ అధ్యక్షుడుకి వీడీసీ, ఆలయ కమిటీ తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.